ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

# ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

సోమవారం । 25 । మే । 2026

## రోహిణీ కార్తె ఎఫెక్ట్..

### తెలంగాణలో 46.5°C దాటిన ఉష్ణోగ్రతలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 25:**
తెలంగాణ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. రోహిణీ కార్తె ప్రవేశించిన వేళ భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు.

తెలంగాణ ప్రణాళికా సంఘం ఇయ్యాల విడుదల చేసిన గరిష్ట ఉష్ణోగ్రతల వివరాల ప్రకారం.. రాష్ట్రంలోని మెజారిటీ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. చాలా ప్రాంతాల్లో ఎండ తీవ్రత 45 డిగ్రీల నుండి ఏకంగా 46.5 డిగ్రీల సెల్సియస్‌కు చేరడంతో జనం ఇళ్ల నుండి బయటకు రావడానికే భయపడుతున్నారు. ఉదయం 9 గంటల నుంచే మొదలవుతున్న ఎండ తీవ్రత, మధ్యాహ్నానికి నిప్పుల కొలిమిని తలపిస్తోంది.రాష్ట్రంలోనే అత్యధికంగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అత్యధికంగా 46.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత



నమోదైంది. హైదరాబాద్‌లో కూడా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల మార్కును దాటేసింది



కాంగ్రెస్ సర్కార్ షాకింగ్ నిర్ణయం.. వారి రేషన్ కార్డు రద్దు.

2



కర్ణాటకలో మళ్లీ కుర్చీల కొట్లాట రేపు హైకమాండ్ క్లారిటీ..!

2



కోకాపేటలో రెడీ అవుతున్న ప్రభాస్ డ్రీమ్ హౌస్.. ఎన్ని కోట్ల ఖర్చు ఎంతంటే...?

3



పాపం...పిచ్చి మొఖంది..గోలీ అనుకుని ఎయిర్‌పాడ్ మింగేసింది.. ఆ తర్వాత ఎం జరిగిందంటే...?

3





మహారాణా బీఆర్ఎస్ మీటింగ్‌లో మాజీ కార్పొరేటర్లకు క్లాస్ పీకుతున్న మాజీ మంత్రి తలసాని, తలసాని గుస్సాతో స్టేజ్ పై మైండ్ బ్లాక్ అయిన మాజీ కార్పొరేటర్లు

# అంబర్‌పేట బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లకు ‘తలసాని’ క్లాస్

- కండ్లు నెత్తికెక్కినయా..?.. అంటూ గుస్సా
- కార్యకర్తలను మర్చిపోయి నోళ్లకు నో టికెట్
- అయారాం.. గయారాం గాళ్లకు పార్టీలో చోటు లేదంటూ కామెంట్..
- ఏం.. ఎమ్మెల్యే చుట్టూ తిరుగంగనే టిక్కెట్లు వస్తయి అనుకుంటుండ్రా అంటూ ప్రశ్న...?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముందే దుమ్ముదులిపిన మాజీ మంత్రి... సమర్థించిన కేటీఆర్
- ఒక్కసారిగా వేదిక మీదున్న లీడర్ల మైండ్ బ్లాక్..!
- ఇక పాతోళ్లకు టిక్కెట్లు ఇవ్వరనే యాడ చూసినా చర్చ
- ఆశావహుల్లో ఫుల్ జోష్..
- ‘హుషారుగా’ బస్తీ బాటకు రెడీ..!

**అంబర్‌పేట, మే 25 (ఇయ్యాల్టి న్యూస్):**
నిన్న ఆదివారం.. అంబర్ పేట మహారాణా ఫంక్షన్ హాల్ వేదికగా రాబోయే గ్రేటర్ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో నియోజకవర్గం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల మీటింగ్ జరిగింది..ఈ మీటింగ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరై మాట్లాడారు. ఇదే క్రమంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా హాజరై మాట్లాడారు. కేసీఆర్ అట్ల...రేవంత్ రెడ్డి ఇట్ల.. అంటూ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతున్నాడు. స్పీచ్ ఇస్తూనే ఒక్కసారిగా వేదికపై ఉన్న బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ల వైపు తిరిగి చూస్తూ ఉగ్రరూపం రూపం దాల్చిండు...మీరు గెలవగానే కార్యకర్తలను మర్చిపోతారా అంటూ గరం అయ్యిండు. అయారాం.. గయారాం గాళ్లకు నో టికెట్ ఇయ్యమంటూ క్లారిటీ ఇచ్చిండు.దీంతో వేదిక మీద ఉన్న మాజీ కార్పొరేటర్ల మైండ్ బాక్స్ అక్ అయ్యింది.. గ్రేటర్ ఎన్నికల్లో టిక్కెట్ల కోసం ఎదురు చూస్తున్న పాతోళ్లుకు ఇక టికెట్లు రావనె మాజీ మంత్రి క్లారిటీ ఇవ్వడంతో ఎవరి గురించి ఈ మాటలు అన్నారో అని ఒక్కక్కరూ నెత్తి గోక్కుంటున్న వైనం పై ఇయ్యాల్టి స్పెషల్ స్టోరీ......

### గెల్వంగనే.. కండ్లు నెత్తికెక్కినయా

అంబర్‌పేట నియోజకవర్గం బీఎస్ ముఖ్య కార్యకర్తల మీటింగ్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఒక్కసారిగా ఉగ్రరూపం దాల్చిండు. వేదిక మీదున్న కొందరు కార్పొరేటర్ల వైపు చూస్తూ.. “కండ్లు నెత్తికెక్కినయా?” అంటూ కడిగి పారేసిండు. గెలవంగనే రక్తం కూడుకుని పనిచేసిన కార్యకర్తలను పక్కనపెట్టి, సొంత లాభాలు చూసుకుంటున్నారని. “ఇప్పుడు మల్ల టికెట్ల కోసం ఎమ్మెల్యే చుట్టూ తిరుగుతుండ్రు.. గిట్ల తిరిగితే ఎట్టి పరిస్థితుల టికెట్లు రావు.. రాసి పెట్టుకోండి అని కరాఖండిగా తేల్చి చెప్పిండు.

### పార్టీయే తల్లి.. జెండా తీస్తే నువ్వు జీరో!

“పార్టీ అంటే తల్లిలాంటిది.. పార్టీ లేకపోతే మనమెవ్వరం లేము. బస్తీలకు పోయి నేను బీఆర్ఎస్ అని చెప్తేనే జనం గుర్తుపడతారు తప్ప.. నిన్ను తీసేసినంక నీ మొఖం కూడా ఎవ్వడు చూడడు” అంటూ తలసాని గట్టిగనే హెచ్చరించిండు. ఈ దెబ్బతో స్టేజీ మీద కూర్చున్న మాజీ కార్పొరేటర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తినట్టయింది. ఒక్కసారిగా అందరి మైండ్ బ్లాక్ అయిపోయింది.

### ఇంతకీ ఆ ‘ముగ్గురు’ ఎవరబ్బా..? నియోజకవర్గంలో రచ్చ రచ్చ!

తలసాని వేసిన కౌంటర్లు ఇప్పుడు అంబర్‌పేట నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారాయి.ఇంతకీ తలసాని అన్నది ఎవరిని? అంటూ గుసగుసలు మొదలయ్యాయి. రోజు ఎమ్మెల్యే చుట్టూ తిరిగే అంబర్‌పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్‌ను ఉద్దేశించే అన్నారా? అని కొందరు అనుకుంటుండ్రు. బీజేపీ నుంచి గెలిచి బీఆర్ఎస్‌లో చేరిన బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మా వెంకట్ రెడ్డి గురించి ఈ మాటలన్నారా? అని మరికొందరు చర్చించుకుంటున్నరు...ఇక ..రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో జనరల్ రిజర్వేషన్ ఎక్కడ వస్తదా.. అని ఆశగా ఎదరు చూస్తూ ఏ డివిజన్ నుంచి పోటీ చేయాలె. అనే లెక్కలు కడుతూ ఏ పార్టీ టికెట్ ఇచ్చినా తన భర్త సీనియర్ నాయకుడు కూడా బరిలో ఉన్నాడంటూ ప్రచారం నేపథ్యంలో బాగ్ అంబర్‌పేట మాజీ కార్పొరేటర్ పద్మావతి డీపీ రెడ్డి గురించేనా ఈ క్లాస్? అని బస్తీల్లో టాక్ నడుస్తోంది.

### నాకేం ఫరక్ పడదు.. లైట్ తీసుకుంటున్న గోల్నాక కార్పొరేటర్.. !

ఓ వైపు తలసాని వ్యాఖ్యలతో లీడర్లంతా టెన్షన్ పడుతుంటే.. గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ మాత్రం మస్త్ కూల్‌గా ఉన్నారు. “నేనైతే ఎప్పుడూ ఎమ్మెల్యే వెనకాల తిరగలేదు.. నా పని నేను చేసుకుంటూ పోతున్నా. కాబట్టి ఆ మాటలు నా గురించి మాత్రం కాదు అంటూ ఈజీగా లైట్ తీసుకుంటున్నారు.

### ఆశావహుల్లో జోష్.. ‘హుషారుగా’ బస్తీ బాట!

మరోవైపు, జనాలను, కార్యకర్తలను పట్టించుకోని పాత కార్పొరేటర్లకు ఈసారి టికెట్లు దక్కవనే హింట్ రావడంతో.. కొత్తగా టికెట్ ఆశిస్తున్న లీడర్లలో ఉత్సాహం డబుల్ అయింది. “ఇగ మనకు లైన్ క్లియర్ అయినట్టే” అనుకుంటూ వాళ్లంతా ఖుషీ ఖుషీగా ఇప్పటి నుంచి బస్తీల్లో తిరుగుతూ జనంలా కలిసిపోవాలని నిర్ణయించుకున్నారు. ఈసారి ఎట్లైనా టికెట్ కొట్టాలని గట్టి ప్లాన్‌తో ఉన్నారు.



# ఇయ్యాల్టి నుంచి మహిళా వారోత్సవాలు

### మహిళ సంఘాలకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 25:**
మహిళలు స్వశక్తితో ముందుకు సాగేలా ప్రభుత్వ నిర్ణయాలు తీసుకుంటోందని, మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం ఆర్థికంగా నిలబడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా సంఘాలకు ఇప్పటి వరకు రూ.60 వేల కోట్లకు పైగా రుణాలు అందించామని, వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని చెప్పారు. మహిళా సంఘాలు ఉత్పత్తుల గోడౌన్?లకు స్థలాలు ఇస్తామన్నారు. నాణ్యమైన వస్తువు కొనలాంటే మహిళా శక్తి సంఘాల వద్దే కొనాలనుకునేలా బ్రాండ్ వాల్యూ పెంచుకోవాలని సూచించారు. బ్యాంక్ నుంచి రుణాలు ఇప్పించే బాధ్యత నేను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. బ్యాంక్ లోన్ల చెల్లింపులో నిర్మల్ జిల్లా మహిళా సంఘాలు తొలి స్థానంలో ఉన్నాయని చెప్పారు. ఇవాళ్టి నుంచి ప్రభుత్వం మహిళా వారోత్సవాలు ప్రారంభించింది.

ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 8 వేల ఇందిరా మహిళా శక్తి భవనాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ఇవాళ రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో 8 వేల ఇందిరా స్త్రీశక్తి భవనాలకు వర్చువల్ గా సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లలో మహిళా సంఘాలతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి నిర్వహించారు.

## అంబర్‌పేటలో మంచినీటి సమస్యపై జలమండలి ఆఫీస్ ముందు ధర్నా..

- అధికారులకు మెమోరండం అందజేత

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, మే 25:**
అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు బస్తీల్లో తీవ్రంగా ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఖైరతాబాద్‌లోని వాటర్ అండ్ సివరేజ్ బోర్డు డైరెక్టర్ ఆఫ్ జనరల్ మేనేజర్ కార్యాలయం




ముందు సీపీఎం ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. అంబర్‌పేట పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, నాయకులు కార్యాలయం ఎదుట బైఠాయించి అధికారుల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మహేందర్ మాట్లాడుతూ.. గత కొంతకాలంగా అంబర్‌పేట నియోజకవర్గంలోని బస్తీలకు మంచినీటి సరఫరా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ అరకొరగా నీళ్లు వదిలినా... అవి పూర్తిగా డ్రైనేజీ నీటితో కలిసి కలుషితమై వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసనతో వస్తున్న ఈ కలుషిత నీటిని తాగడం వల్ల బస్తీ ప్రజలు, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని అన్నారు.ధర్నా ఉధృతం కావడంతో జలమండలి అధికారులు స్పందించారు. నిరసనకారుల ప్రాజెక్ట్-1 జలమండలి మేనేజర్ సుదర్శన్ ను కలిసి తమ ప్రాంతాల్లోని సమస్యలను కూలంకషంగా వివరించారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయనకు ఒక వినతిపత్రాన్ని అందజేశారు.



## కూకట్‌పల్లి బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్..

### పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 25:**
కూకట్‌పల్లి నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలు నమోదు చేయిస్తున్న దొంగ, డూప్లికేట్ ఓట్ల పట్ల బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, ఏ ఒక్క ఓటరును కోల్పోకుండా క్షేత్రస్థాయిలో పక్కాగా పనిచేయాలని కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే హైదరాబాద్ నగరంలో ప్రతి ఇంటికీ 24 గంటల పాటు నిరంతరం తాగునీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.

## మీది మిషన్ మోడ్ కాదు.. కమీషన్ మోడ్..

- సీఎం రేవంత్‌పై హరీశ్ రావు నిప్పులు

**ఇయ్యాల్టి న్యూస్, సిద్ధిపేట, మే 25:**
తెలంగాణలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ మందగించిందని, ఐకేపీ సెంటర్లలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత



హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్‌ను సందర్శించిన ఆయన, వరి ధాన్యాన్ని పరిశీలించి అక్కడి రైతుల సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆయన ఘాటు విమర్శలు చేశారు. రైతులకు సాగునీరు, కరెంట్, యూరియా అందించడం దగ్గరి నుంచి పండిన పంటను సేకరించే వరకు ప్రభుత్వం ప్రతి దశలోనూ పూర్తిగా ఫెయిల్ అయ్యిందని హరీశ్ రావు విమర్శించారు. రోహిణి కార్తె ప్రవేశించినా సరే, ఇప్పటికీ ధాన్యం కళ్లాల్లోనే ఉండిపోవడం, రైతులు ఎండనక వాననక అరిగోస పడటం రాష్ట్ర చరిత్రలో ముందెన్నడూ చూడలేదన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బిగ్ ట్విస్ట్..



- సిట్ ముందుకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అనుచరుడు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 25:**
తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు, కొడంగల్ కాంగ్రెస్ నేత శ్రీరాం రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. ఇయ్యాల ఆయన బషీర్‌బాగ్ పాత సీపీ కార్యాలయంలో విచారణకు హాజరైయ్యారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి రాజకీయ, ఆర్థిక వ్యూహాలను తెలుసుకునేందుకు ఇంటెలిజెన్స్ అధికారులు శ్రీరాం రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారనే అనుమానంతో ఈ విచారణ జరగనుంది. అధికారులు ఆయన స్టేట్‌మెంట్‌తో పాటు సాంకేతిక ఆధారాలను సేకరిస్తున్నారు

## హైదరాబాద్ మెట్రోపై హక్కులు ప్రభుత్వానికి బదిలీ..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 25:**
హైదరాబాద్ మెట్రోకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చేలా కీలక ఒప్పందం జరిగింది. నగర మెట్రో రైలుకు రూ. 13,600 కోట్లు రీఫైనాన్సింగ్ చేసేందుకు ఐఆర్ఎఫ్‌సీతో ఎల్అండ్‌టీ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. మెట్రో రైలు రీఫైనాన్స్ ఒప్పందంపై సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. ఐఆర్ఎఫ్‌సీ సీఎండీ మనోజ్‌కుమార్ దూబే, సీఎస్ రామకృష్ణారావు సమక్షంలో ఢిల్లీలో ఒప్పందంపై సంతకాలు చేశారు. 20 ఏళ్ల కాలపరిమితితో త్రైమాసిక చెల్లింపుల పద్ధతిలో రుణ సౌకర్యం కల్పిస్తున్నారు.

రూ.13,600 కోట్లు రీ ఫైనాన్సింగ్



ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# మార్కెట్లలో మళ్లీ జోష్..

**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, మే 25:** అంతర్జాతీయ ఉద్రిక్తతలు కొంత తగ్గడం, దేశీయ పెట్టుబడులు స్థిరంగా కొనసాగడం, గ్లోబల్ మార్కెట్లలో రిస్క్ తీసుకునే ధోరణి పెరగడం మార్కెట్లకు ఊతమిచ్చాయి.

గత కొద్ది నెలలుగా విదేశీ ఇన్వెస్టర్ల భారీ అమ్మకాలు, మార్కెట్‌లో నెగెటివ్ సెంటిమెంట్, అధిక వాల్యుయేషన్ల భయాలతో ఒత్తిడిలో ఉన్న మార్కెట్లు ఇప్పుడు మళ్లీ కోలుకుంటున్నాయి.

దీంతో 'మార్కెట్లలో చెడు రోజులు ముగిశాయా?' అనే చర్చ దలాల్ స్ట్రీట్‌లో జోరుగా సాగుతోంది. సోమవారం ఉదయం లాభల్లో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి భారీ లాభాలను చవిచూశాయి.

సెన్సెక్స్ 1,073.61 పాయింట్లు లేదా 1.42 శాతం లాభంతో 76, 488.96 వద్ద నిఫ్టీ 31240 పాయింట్ల వద్ద స్థిర పడింది.





## ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారులకు
# బిగ్ షాక్..
### ఎల్2 నుంచి ఎల్3గా చేంజ్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 15:**
ఇందిరమ్మ పథకంలో భాగంగా హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో డబుల్ బెడ్ ఇళ్ల కోసం అప్లికేషన్ పెట్టుకున్న వారికి బిగ్ షాక్ తగిలింది. ఏళ్ల కొద్ది సొంత ఇళ్లు లేని వారు కిరాయి ఇంటికి అద్దె చెల్లిస్తూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నారు. అయితే లక్షల్లో వచ్చిన అప్లికేషన్లను ఎల్1, ఎల్2, ఎల్3 కేటగిరిగా



నిర్ణయించారు. స్థలం ఉండి, ఇళ్లు లేని పేదలను ఎల్1గా, ఎలాంటి ఇళ్లు, స్థలం లేని వాళ్లను ఎల్2 కేటగిరిలో చేర్చారు. ఇప్పటికే సొంత ఇళ్లు ఉండి దరఖాస్తు చేసుకున్న వారిని ఎల్3లో చేర్చారు. అయితే స్థలం ఉండి ఇళ్లు లేని వాళ్లను ఇందిరమ్మ పథకం ద్వారా రుణాలు చేసి సొంతింటి కలకు సహకారం అందిస్తున్నారు.అయితే ఇందిరమ్మ పథకం ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చేందుకు దరఖాస్తులను తరవుగా పరిశీలిస్తోంది. ఆధార్, రేషన్ కార్డు ఆధారంగా వెరిఫికేషన్ చేస్తోంది. దీంతో చాలా మంది దరఖాస్తు దారులకు సొంత ఇల్లు, కరెంట్ మీటర్లు ఉన్నట్లు చూపించడంతో ఎల్2 దరఖాస్తులను ఎల్3లోకి మార్చుతోంది. దీంతో హైదరాబాద్‌లో దరఖాస్తు చేసుకుని ఎల్2 కేటగిరిలో ఉన్న వాళ్లకు ఆన్ లైన్ పోర్టల్‌లో ఎల్3 కేటగిరి చూపిస్తోంది. దీంతో దరఖాస్తు దారులు ఆందోళన చెందుతున్నారు.



## కాంగ్రెస్ సర్కార్ షాకింగ్ నిర్ణయం..
# వారి రేషన్ కార్డు రద్దు..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 25:**
తెలంగాణ ప్రభుత్వం షాకింగ్ నిర్ణయం తీసుకుంది. అనర్హులైనవారిని గుర్తించి రేషన్ కార్డు రద్దు చేస్తోంది. గత కొంతకాలంగా రేషన్ కార్డుల ఏరివేత కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోంది. అందులో భాగంగా కొంతమంది ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపుదారులు, అధిక జీతం పొందే సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కూడా రేషన్ కార్డులను పొందినట్లు అధికారుల పరిశీలనలో తేలింది. దీంతో వారి కార్డులను పౌరసరఫరాలశాఖ రద్దు చేస్తోంది. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి విచారిస్తున్నారు. అనంతరం అనర్హులుగా తేలితే రద్దు చేస్తున్నారు. పరిమితికి మంచి భూమి ఉండటం, రూ.6 లక్షల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం ఉండటం, ఐటీ రిటర్న్ దాఖలు చేసేవారిని గుర్తించి అనర్హులుగా ప్రకటిస్తున్నారు

## కోటి మంది మహిళలను
# కోటీశ్వరులను చేస్తాం
### - మంత్రి సీతక్క

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 25:**
రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఒకప్పుడు చిన్న



పొదుపు సంఘాలుగా ప్రారంభమైన స్వయం సహాయక సంఘాలే నేడు తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచాయని మంత్రి సీతక్క అన్నారు.

వారం రోజుల పాటు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళా వారోత్స వాల సందర్భంగా మంత్రి హైదరాబాద్‌లోని ప్రజాభవన్ నుంచి వీడియో సందేశాన్ని విడుదల చేశారు.




## సీఎం రేవంత్ సారు చిత్రపటానికి 'డ్రోన్'తో
# క్షీరాభిషేకం..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 25:**
సీఎం ఎనుముల రేవంత్ రెడ్డికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, విద్యార్థులు వినూత్న రీతిలో కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం చొప్పదండి నియోజకవర్గ పరిధిలోని గంగాధర మండలానికి ప్రభుత్వ డిగ్రీ కాలేజీని మంజూరు చేయడంతో పాటు నూతన కళాశాల నిర్వహణకు గాను తక్షణమే 29 పోస్టులను నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గంగాధర మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి భారీ చిత్రపటానికి వ్యవసాయానికి ఉపయోగించే అత్యాధునిక డ్రోన్ సహాయంతో ఆకాశం నుండి పాలాభిషేకం చేశారు కాంగ్రెస్ శ్రేణులు. ఈ వినూత్న కార్యక్రమం ఇప్పుడు నియోజకవర్గంలోనే కాక సోషల్ మీడియాలోనూ హాట్ టాపిక్‌గా మారింది.

# మహిళలకు గుడ్‌న్యూస్.. ఇకపై అన్ని నియోజకవర్గాల్లో ఉమెన్ పెట్రోల్ బంక్స్..!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 25:**
తెలంగాణలోని సాధికారత, మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక స్థితిగతులను పెంపొందించే దిశకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే ప్రభుత్వం తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే మహిళా సమాఖ్యల ద్వారా పెట్రోల్ బంక్‌లను ఏర్పాటు చేసిన ప్రభుత్వం.. అవి విజయవంతంగా నడుస్తుండడంతో వాటిని రాష్ట్రంలోని అన్ని నియోగజకవర్గాలకు విస్తరించాలని నిర్ణయం తీసుకుంది.
ఈ మేరకు అన్ని నియోజకవర్గాల్లోనూ మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో పెట్రోలు బంకులను ఏర్పాటు చేయాలని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇందుకు సంబంధించిన కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసిన సెర్ప్ పనులను మరింత వేగవంతం చేసింది.

## బెంగుళూరులో
# కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి...
### భూగర్భ సర్వేక్షణ అధికారులతో రివ్యూ



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 25:** కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి ఈ రోజు జి.కిషన్ రెడ్డి బెంగుళూరులో పర్యటించారు. అక్కడ భారతీయ భూగర్భ సర్వేక్షణ, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ అధికారులతో కీలక సమీక్షా సమావేశాలు నిర్వహించి, పెండింగ్ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ఆదేశించారు.
దేశంలో మినరల్ సెక్యూరిటీని పటిష్టం చేయ డానికి, లిథియం వంటి కీలకమైన ఖనిజాల అన్వేషణను మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని అధికారులకు ఆయన స్పష్టం చేశారు.



## కర్ణాటకలో మళ్లీ కుర్చీల కొట్లాట..
# రేపు హైకమాండ్ క్లారిటీ..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 15:** కర్ణాటక రాజకీయాల్లో సీఎం మార్పు అంశం పెను సంచలనంగా మారింది. ముఖ్యమంత్రి పీఠం విషయంలో సీఎం సిద్దరామయ్య వర్సెస్ డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య సాగుతున్న ఆధిపత్య పోరు కాంగ్రెస్ హైకమాండ్‌కు మరోసారి తలనొప్పిగా మారింది.
తనకు అవకాశం ఇవ్వాల్సిందేనని శివ కుమార్ పట్టుబట్టడంతో ఈ సమస్యకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు అధిష్టానం రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు రేపు మంగళవారం ఉదయం 11 గంటలకు సిద్ధరామయ్యను ఢిల్లీకి రావాలని హైకమాండ్ ఆదేశించింది. దీంతో రేపు హస్తినాలో ఏం జరగబోతోందని అనేది కన్నడనాట తీవ్ర ఉత్కంఠ రేపుతోంది.

# నేరస్థుల గుండెల్లో సువేందు సర్కార్ రైళ్లు..
### నేరస్థుడిని లోదుస్తుల్లో తీసుకెళ్లిన హౌరా పోలీసులు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 25:**
పశ్చిమ బెంగాల్‌లో అధికార మార్పు తర్వాత రాష్ట్రంలో నేరస్థులపై పోలీసులు కఠిన చర్యలు ప్రారంభించారు. హౌరా నగరంలో పేరుమోసిన నేరస్థుడు ఆకాష్ సింగ్‌ను హౌరా పోలీసులు అదుపులోకి తీసుకుని లోదుస్తుల్లో వీధుల్లో ఊరేగించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోలీసులు ఆకాష్ సింగ్‌ను మాలిపంచ్‌ఘురా, గోలబారి పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు నేరస్థలాలకు తీసుకెళ్లి సీన్ రీకన్స్ట్రక్షన్ నిర్వహించారు.. కాగా..పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో



బీజేపీ భారీ విజయాన్ని నమోదు చేసి అధికారంలోకి వచ్చింది. పార్టీ నేత సువేందు అధికారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్రంలో నేరాలపై జీరో-టాలరెన్స్ విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించారు.



# ఆ మూడు 'ఎఫ్'లపై ఫోకస్ పెట్టండి..
### ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 25:**
అమెరికా- ఇరాన్ యుద్ధం కారణంగా దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రధాని మోదీ హైదరాబాద్ వేదికగా పలు సూచనలు చేసిన విషయం తెలిసిందే. ఆ సూచనలపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. దేశ ప్రజలు ఆ మూడు 'ఎఫ్' లపై ఫోకస్ పెట్టాలని చెప్పింది. ముంబై వేదికగా జరిగిన ఒక కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ దేశ ఆర్థిక పరిస్థితి, విదేశీ మారక నిల్వల సంరక్షణ పై కీలక వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న ఆర్థిక సవాళ్లను అధిగమించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును ఆమె సమర్థించారు. ప్రస్తుతం దేశం "త్రీ ఎఫ్స్" ఫ్యూయల్ (ఇంధనం), ఫెర్టిలైజర్ (ఎరువులు), ఫారిన్ ఎక్స్ఛేంజ్ (విదేశీ మారకం) పై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు.

# ఇరాన్‌తో శాంతి చర్చలు చేస్తున్నాం
### కానీ బ్యాడ్ డీల్‌కు ఒప్పుకోం: మార్కో రూబియో

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 25:**
ఇరాన్‌తో శాంతి చర్చలు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో సోమవారం తెలిపారు. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎట్టిపరిస్థితుల్లోనూ ఒక చెడ్డ ఒప్పందాన్ని ఒప్పుకోరని తేల్చిచెప్పారు. ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ, ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అనంతరం ఆగ్రాలోని తాజ్‌మహల్ సందర్శన కోసం బయలుదేరారు.

"ఇరాన్?తో చర్చలు ఇంకా పురోగతిలో ఉన్నాయి. జలసంధులను తిరిగి తెరిపించడం, అలాగే అణు అంశాలపై ఒక నిర్దిష్ట కాలపరిమితితో కూడా అర్థవంతమైన చర్చలు



జరపడం వంటి అంశాలపై బలమైన ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ చర్చలు విజయవంతం అవుతాయని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు

# ఇంకా సీక్రెట్ ప్లేస్‌లోనే మొజ్తాబా..
### దూతల సాయంతోనే మెసేజ్‌లు..?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 25:** అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందంపై సుదీర్ఘంగా చర్చలు జరుగుతున్నా అవి ఇంకా ఓ కొలిక్కిరావట్లేదు. ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ అందుబాటులో లేకపోవడమేనని దీనికి కారణమని తెలుస్తోంది. మొజ్తాబా ప్రస్తుతం రహస్య ప్రాంతంలో ఉన్నాడని అగ్రరాజ్య ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి. కేవలం దూతల సాయంతోనే అధికారులు, నాయకులకు ఖమేనీ ఆదేశాలు జారీ చేస్తున్నట్లు సమాచారం.





## ఒడిశాలో హృదయ దారుణ ఘటన..
# అక్క అస్థిపంజరంతో బ్యాంక్‌కు..!

**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, మే 25:** ఒడిశాకు చెందిన జీతూ ముండా అనే గిరిజనుడి ఆవేదన నెటిజన్లను కన్నీళ్లు పెట్టిస్తోంది. తన మరణించిన సోదరి ఖాతాలో ఉన్న రూ19,300 డ్రా చేసుకునేందుకు బ్యాంకుకు వెళ్లగా, అధికారులు నిబంధనల పేరుతో తిరస్కరించారు. మూడు నెలలు తిరిగినా అధికారులు నమ్మకపోవడంతో, విసిగిపోయిన అతడు శ్మశానంలో పూడ్చిన సోదరి అస్థిపంజరాన్ని తవ్వి తీసి, 3 కిలోమీటర్లు నడిచి బ్యాంకు ముందుకు తెచ్చి నిరసన తెలిపాడు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

# పాపం... పిచ్చి మొఖంది..గోలీ అనుకుని ఎయిర్‌పాడ్ మింగేసింది.. ఆ తర్వాత ఎం జరిగిందంటే...?



ఇయ్యాల్టి న్యూస్, మే 25:మనలో చాలా మంది రాత్రి వేళల్లో బెడ్‌పై పడుకుని ఫోన్ చూస్తూనో లేదా వేరే ఆలోచనల్లోనో పరధ్యానంగా ఉంటారు. కానీ, ఇక్కడ ఒక మహిళకు ఈ పరధ్యానమే ఊహించని షాక్ ఇచ్చింది. ఒక 27 ఏళ్ల మహిళ రాత్రి వేళ నిద్రపోయే ముందు మందు బిళ్ల అనుకుని పొరపాటున ఆపిల్ ఎయిర్‌పాడ్‌ను మింగేసింది. అమెరికాకు చెందిన 27 ఏళ్ల కార్లీ బెల్‌మర్ రాత్రి వేళ నిద్రపోవడానికి మంచంపైకి వెళ్లే ముందు తీవ్రమైన నొప్పితో బాధపడుతుంది. అందుకోసం ఆమె ఐబూప్రోఫెన్ అనే పెయిన్ కిల్లర్ టాబ్లెట్ వేసుకోవాలని అనుకుంది. ఆ సమయంలో ఆమె ఒక చేతిలో పెద్ద పరిమాణంలో ఉన్న ఐబూప్రోఫెన్ 800 టాబ్లెట్, మరో చేతిలో తన ఎడమ చెవి ఎయిర్‌పాడ్‌ను పట్టుకుంది. అయితే తీవ్రమైన పరధ్యానంలో ఉన్న ఆమె, టాబ్లెట్‌కు బదులుగా ఎయిర్‌పాడ్‌ను నోట్లో వేసుకుని నీళ్లతో గటగటా మింగేసింది. మింగిన కొద్దిసేపటికి కానీ ఆమెకు తాను మింగేసింది టాబ్లెట్ కాదని, ఎయిర్‌పాడ్ అని అర్థం కాలేదు. వెంటనే వాంతి చేసుకోవడానికి ప్రయత్నించినప్పటికీ అది బయటకు రాలేదు. ఆ సమయంలో అత్యంత విచిత్రమైన విషయం ఏమిటంటే... కడుపులోకి వెళ్లిన ఎయిర్‌పాడ్ అప్పటికీ ఆమె ఐఫోన్‌కు బ్లూటూత్ ద్వారా కనెక్ట్ అయ్యే ఉంది. ఆ కంగారులో ఆమె తన స్నేహితురాలికి ఒక వాయిస్ మెసేజ్ పంపగా, ఆ వాయిస్ నోట్ ఆడియో కడుపులో ఉన్న ఎయిర్‌పాడ్ నుండి స్పష్టంగా వినిపించింది.ఆ ఎయిర్‌పాడ్ ఆమె జీర్ణవ్యవస్థ ద్వారా సురక్షితంగా బయటకు వచ్చేసినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం ఈ వింత సంఘటన సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.




**ఇయ్యాల్టి న్యూస్, మే 25, క్రైం:**

లవర్ సంతోషం కోసం అమ్మ నగలు అమ్మేసిన కొడుకు ఉదంతం సిద్దిపేట జిల్లాలో మన సిద్ధి పేట జిల్లాలో ట్రెండ్ అవుతోంది. తన గర్ల్‌ఫ్రెండ్‌ను సంతోష పెట్టడం కోసం ఆమె అడిగినవన్నీ కొనివ్వడం కోసం ఓ ప్రబుద్ధుడు సొంత తల్లి బంగారు నగలను దొంగిలించి అమ్మేశాడు. తల్లి ఫిర్యాదుతో పోలీసులు విచారణ చేపట్టగా ఈ లవ్ స్టోరీ కాస్తా వెలుగులోకి వచ్చింది.



## ఎద సొంపులతో
# కవ్విస్తూ...
### రెడ్ చీరలో ఐశ్వర్య మీనన్ స్టైలిష్ లుక్


ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 25: యంగ్ హీరోయిన్ ఐశ్వర్య మీనన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈ ముద్దుగుమ్మ 'స్పై' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఆ తర్వాత 'భజే వాయువేగం' సినిమాలో హీరోయిన్‌గా నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. సినిమాల్లో తన అందాలను ఆరబోయడంలో వెనకడుగు వేయని ఈ భామ సోషల్ మీడియాలో కూడా అదే జోరు కొనసాగిస్తోంది.




చూసి ముర్వాలే


## పోరగాళ్లకు కిక్కెస్తున్న
# రుహాని శర్మ...

**ఇయ్యాల్టి న్యూస్ , సిన్మా, మే 25 :** రుహాని శర్మ సొగసైన తెరపై ఉనికి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. తన సహజ అందంతో ఇండియన్ సినీ ఇండ్రస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న రుహాని శర్మ పోరగాళ్లకు కిక్కెక్కించేలా ఇలా తన పిక్క్ రిలీజ్ చేసింది



## చరణ్ వర్సెస్ తారక్..
# మొదలైన రచ్చ..!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 25: ఎన్టీఆర్ డ్రాగన్ టీజర్, రామ్ చరణ్ పెద్ది ట్రైలర్ విడుదలైన తర్వాత టాలీవుడ్‌లో కొత్త చర్చ మొదలైంది. రెండు విభిన్న జోనర్స్ అయినప్పటికీ, రెండు పెద్ద సినిమాల టీజర్, ట్రైలర్ ఒకేసారి వచ్చినప్పుడు పోలికలు సహజం. అభిమానులు తమ హీరోనే గొప్ప అని చెప్పుకుంటూ సైలెంట్ వార్‌కు తెరలేపారు. తాజాగా రెండు రోజుల వ్యవధిలో విడుదలైన ఈ గ్లింప్స్‌లలో హీరోల మేకోవర్‌లు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. డ్రాగన్ కోసం తారక్ చేసిన మేకోవర్ పట్ల అభిమానులు ఫిదా అవుతున్నారు. ఆయన కష్టాన్ని గుర్తించి, గ్లిమ్స్ హాలీవుడ్ స్థాయిలో ఉందని ప్రశంసిస్తున్నారు. మరోవైపు, పెద్ది కోసం చరణ్ కూడా క్రికెటర్, రెజలర్, రన్నర్ వంటి పాత్రలకు తగ్గట్లు ఒళ్లు హూణం చేసుకున్నారు. సోషల్ మీడియాలో తారక్, చరణ్ ఫ్యాన్స్ మధ్య డిబేట్ నడుస్తోంది. రెండు సినిమాల్లో ఏది బెస్ట్, ఎవరి మేకోవర్ ఎలా ఉందనే చర్చలు లోతుగా జరుగుతున్నాయి. పెద్ది స్పోర్ట్స్ డ్రామా కాగా, డ్రాగన్ ఇంటర్నేషనల్ మాఫియా నేపథ్యంలో నడుస్తుంది.



## బాలీవుడ్‌ను పక్కన
# పెట్టిన జాన్వీ..
### చూపంతా సౌత్‌పైనే..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 25 : అందాల రాశి శ్రీదేవి, బోనీ కపూర్‌ల ముద్దుల కూతురు జాన్వీ కపూర్ హిందీ సినిమాల తో కెరీర్‌ను ప్రారంభించిన అక్కడ మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత సౌత్ సినిమాల్లో నటించేందుకు ఆసక్తి చూపించి 'దేవర పార్ట్ 1' చిత్రంతో సౌత్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ మంచి విజయం సాధించడంతో ఆమెకు సౌత్‌లో కూడా మంచి గుర్తింపు లభించింది. తాజాగా ఈమె 'పెద్ది' అనే మరో తెలుగు సినిమాలో హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమా వచ్చే నెల రిలీజ్ కానుంది. ఇక తాజాగా ధ్రువ్ విక్రమ్ హీరోగా తెరకెక్కనున్న ఓ కోలీవుడ్ చిత్రానికి కూడా జాన్వీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ వార్తతో బాలీవుడ్ కంటే సౌత్ సినిమాలపైనే జాన్వీ ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు.

## కోకాపేటలో రెడీ అవుతున్న
# ప్రభాస్ డ్రీమ్ హౌస్..
### ఎన్ని కోట్ల ఖర్చంటే...?...



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 25:** పాన్-ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ తన కలల ఇంటిని సాకారం చేసుకునే పనిలో సీరియస్‌గా నిమగ్నమయ్యారు. దాదాపు రెండేళ్ల క్రితం హైదరాబాద్‌లోని కోకాపేట్ ఓఆర్ఆర్ జంక్షన్ సమీపంలో ఎకరం రూ.75 కోట్ల చొప్పున భారీ ధర వెచ్చించి కొన్ని ఎకరాల భూమిని ఆయన కొనుగోలు చేశారు. ఇప్పుడు అదే స్థలంలో ఒక అత్యంత విలాసవంతమైన భారీ ప్యాలెస్ లాంటి ఇంటి నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఈ ఇంటి నిర్మాణం కోసం కనీసంగా రూ.300 కోట్లకు పైగా బడ్జెట్ కేటాయించారనే గుసగుసలు ఇప్పుడు టాలీవుడ్‌లో వైరల్ అవుతున్నాయి.